జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్



నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట



మంగళవారం, డిసెంబర్ 23, 2025 పేజీలు: 10

మహబూబ్‌నగర్ క్రికెట్ గ్రౌండ్‌ను ఐపీఎల్ వేదికగా

# అభివృద్ధి చేస్తాం

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా అంతర్ జిల్లా టీ20 టోర్నమెంట్ ప్రారంభం



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 22**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ క్రికెట్ గ్రౌండ్‌ను ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లకు అనువుగా అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన అంతర్ జిల్లా టీ20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జనుంపల్లి అనిరుధ్ రెడ్డి, గడ్డం వినోద్ వెంకటస్వామి కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ, ఈ వేదికను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

-మిగతా 2లో..

విద్యా రంగంలో

# కొత్త మైలురాయి

-బీసీ బాలికల హాస్టల్‌లో డిజిటల్ లెర్నింగ్ సెంటర్ ప్రారంభం
-విద్యా ప్రదాతగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి నిలుస్తున్నారు
-మంత్రి పొన్నం ప్రభాకర్



గొర్రెల కాపరుల సంక్షేమమే

# ప్రభుత్వ లక్ష్యం

-నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభించిన మంత్రులు
- రూ.4.5 కోట్లతో డీవార్మింగ్, కొత్త బీమా పథకాలతో కాపరులకు భరోసా

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 22**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

గొర్రెల కాపరుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

-మిగతా 2లో..



ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

-1500 ఎకరాల లక్ష్యాన్ని రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 22**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖలతో పాటు అనుబంధ శాఖల అధికారులతో ఆయిల్ పామ్ సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

-మిగతా 2లో..

## గొర్రెల కాపరుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సోమవారం మహబూబ్‌నగర్ మండలం అప్పనపల్లి గ్రామంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహారుద్దీన్‌లతో కలిసి గొర్రెలు%-%మేకలకు నట్టల నివారణ (డీవార్మింగ్) మందులు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం రెండు సార్లు చేపట్టే నట్టల నివారణ కార్యక్రమాన్ని ఈ ఏడాద?? ప్రభుత్వం రూ. 4.5 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గొర్రెలు, మేకల ఆరోగ్యం మెరుగుపడి ఉత్పాదకత పెరుగుతుందని, అనవసర మరణాలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు.

గొర్రెలు, మేకలు వ్యాధుల కారణంగా మృతిచెందినప్పుడు కాపరులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కొత్త బీమా పథకాలను తీసుకువస్తోందని మంత్రి పేర్కొన్నారు. పశుపోషణే అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారం కావడంతో, వాటి సంరక్షణకు ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని తెలిపారు. కుక్కల దాడుల నుంచి గొర్రెలు, మేకలను కాపాడేందుకు తేలికపాటి, బలమైన రక్షణ నెట్‌లను కాపరులకు అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఇవి వినియోగానికి సులభంగా ఉండటంతో పాటు రాత్రి సమయంలో పశు వులకు మెరుగైన భద్రత కల్పిస్తాయని చెప్పారు. అలాగే కాపరుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం కాపరి మరణ బీమా పథకాన్ని మరింత బలోపేతం చేస్తోందని, పాము కాటు లేదా ఇతర ప్రమాదాల వల్ల కాపరులు మృతిచెందితే వారి కుటుంబాలకు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పశుసంవర్ధక పథకాలను కాపరులు పూర్తిగా వినియోగించుకోవాలని, వెటర్నరీ సిబ్బందితో సమన్వయం చేసుకుని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, ఇతర అధికారులు, గొర్రెల కాపరి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో కొత్త మైలురాయి

మహబూబ్‌నగర్ డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సమాజ అభివృద్ధికి విద్యే మూలాధారం అని మరోసారి రుజువు చేస్తూ, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యా రంగంలో కొత్త మైలురాయిని నెలకొల్పారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ ప్రాంగణంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి స్వర్గీయ యెన్నం జానకి రామిరెడ్డి జ్ఞాపకార్థంగా స్వంత నిధులతో ఏర్పాటు చేసిన డిజిటల్ లెర్నింగ్ సెంటర్‌ను రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్ వెంకటస్వామి, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తి మాత్రమే కాకుండా, ఆ విద్య విలువలను సామాజిక బాధ్యతగా మలచిన నాయకుడని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా ప్రైవేట్ విద్యార్థులకు సమానంగా ఆధునిక అవకాశాలు పొందాలనే సంకల్పంతో డిజిటల్ లెర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని తెలిపారు.

స్వర్గీయ యెన్నం జానకి రామిరెడ్డి విద్య, విలువలు, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని గుర్తుచేసిన మంత్రి, వారి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రం వందలాది బాలికల జీవితాల్లో జ్ఞానవెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమానికి గాను ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ చేసిందని తెలిపారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా డిజిటల్ టెక్నాలజీ, కంప్యూటర్ నైపుణ్యాలు, ఆన్‌లైన్ లెర్నింగ్‌లో విద్యార్థులు నైపుణ్యం సాధించాలని సూచించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్య, ఆధునిక సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో ఈ డిజిటల్ లెర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా రంగానికి మరింత తోడ్పాటు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, డి సీసీ ప్రెసిడెంట్ సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జీ గోనెల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు సమన్వయంతో పనిచేయాలి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు కేటాయించిన 1500 ఎకరాల ఆయిల్ పామ్ కొత్త తోటల లక్ష్యాన్ని సాధించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 714 ఎకరాలకు పరిపాలన అనుమతులు లభించగా, 303 ఎకరాల్లో కొత్త ఆయిల్ పామ్ తోటలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగిలిన 1197 ఎకరాల లక్ష్యాన్ని రాబోయే రెండు నెలల్లో సాధించేందుకు వ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచాలని, రైతులకు ఆయిల్ పామ్ పంట లాభాలు, సాగు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. 2020%-%21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు మహబూబ్‌నగర్ జిల్లాలో ఉద్యాన శాఖ సబ్సిడీతో 1191 మంది రైతుల క్షేత్రాల్లో సుమారు 4600 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు నాటినట్లు తెలిపారు. ఈ తోటల్లో 2020%-%21లో నాటిన మొక్కల నుంచి ప్రస్తుతం గెలల దిగుబడి ప్రారంభమైందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాలుగో సంవత్సరం నుంచి గెలలు వేయడం ప్రారంభమవుతాయని, ఏడవ సంవత్సరం నుంచి దిగుబడులు స్థిరపడతాయని, తదుపరి 30 సంవత్సరాల వరకు నిరంతరంగా గెలల దిగుబడి ఉంటుందని వివరించారు. 15 రోజులకు ఒకసారి గెల కటింగ్ జరుగుతుందని తెలిపారు.

ఇప్పటివరకు 482 ఎకరాల్లో 86 మంది రైతుల క్షేత్రాల నుంచి సుమారు 829 టన్నుల ఆయిల్ పామ్ గెలలను కోసి ఫ్యాక్టరీకి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఎకరాకు సగటున 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తుందని, దాంతో సుమారు రూ. 1.20 లక్షల వరకు ఆదాయం లభిస్తుందని చెప్పారు. ఖర్చులు పోను నికరంగా ఎకరాకు రూ. 90 వేల వరకు లాభం మిగులుతుందని తెలిపారు.

వ్యవసాయ శాఖ సిబ్బంది వరి రైతులతో, సహకార శాఖ ఉద్యోగులు ప్రాథమిక పరపతి సంఘ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ఆయిల్ పామ్ తోటలు ఏర్పాటు చేసి జిల్లా లక్ష్యమైన 1500 ఎకరాలను సాధించాలని కలెక్టర్ కోరారు. గుర్తించిన రైతుల నుంచి ఉద్యాన శాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరించి, ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ ద్వారా మొక్కల సరఫరా, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీల ద్వారా నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి కే. వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి కృష్ణ, క్షేత్ర స్థాయి సిబ్బంది, బాలరాజు (ఏరియా మేనేజర్, ప్రీ యూనిక్యూ ఆయిల్ పామ్ కంపెనీ)తో పాటు పలు డ్రిప్ ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. 2

## భాధ్యతలు చెపట్టిన గ్రామ పాలకులు




**-ప్రమాణస్వీకారం చేసిన సర్పంచులు**

**-పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్: డిసెంబర్ 22ప్రజా జ్యోతినాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఇటీవలే ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి రాజేష్ రెడ్డి పాల్గొనిశుభాకాంక్షలు



తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు,పార్టీ నాయకులు,అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.



### మహబూబ్‌నగర్ క్రికెట్ గ్రౌండ్‌ను ఐపీఎల్ వేదికగా

# అభివృద్ధి చేస్తాం

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ యువ క్రీడాకారుల ప్రతిభను మరింత మెరుగుపర్చేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మంచి ఆలోచనతో ప్రారంభించిన కార్యక్రమాలు ఎల్లప్పుడూ సానుకూల ఫలితాలను ఇస్తాయని అన్నారు.

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ఈ టోర్నమెంట్ గొప్ప అవకాశమని, క్రీడాకారులకు తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, హెచ్‌సీఏ, సంజీవ్ ముదిరాజ్, డీసీఏ ప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నుంచి పాఠాలు తీసుకొని ముందస్తు భద్రతకు ప్రాధాన్యం

- జడ్చర్లలో భద్రతా అవగాహన వర్క్‌షాప్
- నిమ్స్ యూనివర్సిటీలో అర్ధదిన శిక్షణ కార్యక్రమం నిర్వహణ




**మహబూబ్‌నగర్ డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

తెలంగాణ రాష్ట్ర ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో "కంప్లయెన్స్‌కు మించి భద్రత %-% ఇటీవల జరిగిన ప్రమాదాల నుంచి పాఠాలు" అనే అంశంపై అర్ధదిన భద్రతా శిక్షణ మరియు అవగాహన వర్క్‌షాప్‌ను సోమవారం జడ్చర్లలోని నిమ్స్ యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసు మాట్లాడుతూ, పరిశ్రమలు కేవలం చట్టపరమైన నిబంధనల అమలుకే పరిమితం కాకుండా, ప్రమాదాలు సంభవించకముందే ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భద్రతను సంస్థల సంస్కృతిగా అలవర్చుకుంటేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన సూచించారు.

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జంగయ్య మాట్లాడుతూ, ఇటీవల పరిశ్రమల్లో చోటుచేసుకున్న ప్రమాదాల నుంచి పాఠాలు నేర్చుకుని, అన్ని స్థాయిల్లో భద్రతా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్మికుల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా పరిశ్రమలు పని చేయాలని ఆయన అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వివిధ పరిశ్రమల భద్రతా నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశ్నోత్తరాల సెషన్‌తో పాటు ఉత్తమ భద్రతా విధానాలపై సారవంతమైన చర్చతో ముగిసింది.

## కొప్పునూర్ సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవ సందర్బంగా శుభాకాంక్షలు.



చిన్నంబావి డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)

చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామ సర్పంచ్ గా వడ్డెమాన్ బిచ్చన్న గారు సోమవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహ అధికారి రవీందర్ రెడ్డి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - గ్రామ ప్రజలు ఎన్నో...ఎన్నెన్నో ఆశలతో కొత్త సర్పంచిని ఎన్నుకున్నారు. వారి ఆశలు వమ్ము కాకుండా,కన్న కలలు కళ్ళలుగా మిగిలిపోకుండా,రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ,సహకారాలు అందిస్తూ,గాంధీజీ కలలు గన్న స్వరాజ్యం తెస్తారని ఆకాక్షించారు. అదేవిధంగా ఉప సర్పంచ్,వార్డు సభ్యులు సైతం సర్పంచ్ గారికి అన్నివేళలా సహకరిస్తూ,గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ,ప్రమాణ స్వీకార సందర్భంగా అందరికి పేరు,పేరున శుభాకాంక్షలు అందజేశారు.

# నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 22:**
బీరెల్లి గ్రామం సర్పంచ్ గౌని కవిత రాధాక ృష? రెడ్డిని,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య,ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గద్వాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు.వారు మాట్లాడుతూ.. బీరెల్లి గ్రామంలో నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన గౌని కవిత రాధాక ృషా?రెడ్డి ఉప సర్పంచ్ ఎం. పరుశురాముడు మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా గ్రామ అభివ ృద్ధి కి పాటు పడాలని దానయ్య సర్పంచ్ ను కోరారు.గ్రామ సర్పంచ్ గౌని కవిత రాధాక ృషా?రెడ్డి మాట్లాడుతూ,గద్వాల ఎమ్మెల్యే బండ్ల క ృష?మోహన్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలు తాగునీటి సమస్య డ్రైనేజ్ సమస్య, వ ృద్ధులకు వికలాంగులకు,పింఛన్ వచ్చు లాగు,న యువకులకు,విద్యార్థి విద్యార్థినీలకు కావాల్సిన మౌలిక సమస్యలపై నా వంతు క ృషి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న పాడిపశువులకు సంబంధించిన మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని, గ్రామంలో మొదలగు సమస్యలన్నీటికి అంతర్కరణ శుద్ధితో పనిచేస్తానని సర్పంచ్ గౌని కవిత రాధాక ృషా?రెడ్డి నన్ను



గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న బీరెల్లి గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# నూతన సర్పంచుల ప్రమాణ స్వీకరానికి పలు గ్రామాలలో పాల్గొన బాసు హనుమంతు నాయుడు





**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 22:**
గద్వాల నియోజకవర్గం పరిధిలోని గట్టు మండలం మాచర్ల,బల్గెర,సల్కా పురం,రాయపురంగట్టు,ఎల్లందొడ్డి,తప్పెట్లమోర్స్,ఇందువాసి గ్రామాలలో నూతన సర్పంచుల,ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్లుల ప్రమాణ స్వీకరానికి గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు హాజరై,సర్పంచులు వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం చేయగా ప్రమాణ స్వీకారం చేసిన వారిని శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.బాసు హనుమంత నాయుడు మాట్లాడుతూ..మీ గ్రామాలలో మిమ్మల్ని నమ్మి ప్రజలు సర్పంచులుగా వార్డు మెంబర్లుగా గెలిపించుకోవడం జరిగింది కాబట్టి మీ గ్రామ ప్రజలకు మీరు అన్ని విధాలుగా వారికి సహకరిస్తూ మీ గ్రామాల అభివ ృద్ధి కొరకు తోడ్పాటు ఉండాలని మన సూార్తీగా కోరుకుంటున్నా.ఈ కార్యక్రమంలో నీలకంఠ,శివప్ప,బత్త లయ్య,వెంకటేష్,ఎస్.రామునాయుడు,మద్దిలేటి,సామెలు,రోల్లి క ృష?,సిద్ధప్ప,లోకేష్,రాజు,రజినిబాబు,శ్రీనివాసులు,రవి,వీరేష్ మరియు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాక వెంకట స్వామి వర్ధంతి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**
ఎర్రవల్లి మండల కేంద్రంలో 10వ బెటాలియన్ లో కాకా వెంకటస్వామి వర్ధంతి సందరరేగా బెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం

కమాండెంట్ ఎం. జయరాజు మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని తెలిపారు.బలహీన వర్గాల అభ్యున్నతి పేదల సంక్షేమం సామాజిక న్యాయం కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం కార్మికుల హక్కుల పరిరక్షణ ప్రజాసమస్యల పరిష్కారంలో చేసిన సేవలు సమాజానికి ఆదర్శంగా నిలిచాయి. అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడి ప్రజల హక్కుల కోసం పోరాడి ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ



సూార్తీగా తీసుకుని ఆచరించాలని కమాండెంట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ వాణి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధర్మారావు,నరసింహారాజు, శ్రీనివాసులు ఇతర పాల్గొన్నారు.



# అనిత కృష్ణ సాగర్ సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే హాజరు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి సర్పంచ్ ఉప్పరి అనిత క ృష?సాగర్ సోమవారం రోజున ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నఅలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై నూతన పరిపాలక కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ జ్యోతి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**
అలంపూర్ నియోజకవర్గం వడేపల్లి మండలం కొంకల గ్రామములో సోమవారం రోజున ఉదయం 10:30" లకు సర్పంచ్ వడ్డే జ్యోతి వరదరాజు ప్రమాణం స్వీకార కార్యక్రమంలో పాల్గొన వడ్డేపల్లి మండల మాజీ వైస్ యంపిపి చంద్రశేఖర్ సర్పంచ్, ఉప్పసర్పంచ్ వడ్డే సంజీవ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం చేసిన వారికి నూతన పరిపాలక కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసారు.అనంతరం సర్పంచ్ ఉప్ప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువ పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది కార్యదర్శిలు పాల్గొన్నారు.

# కందూరు బిజెపి సర్పంచ్ బోయ రాధ ప్రమాణ స్వీకారం

**హాజరైన బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యురాలు పద్మజ రెడ్డి,**

అడ్డాకుల, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామపంచాయతీలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయ రాధ రమేష్ గెలుపొందారు. సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారానికి భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ నెంబర్ పద్మజ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నట్టల గోపాల్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గట్టు మల్లేష్, అడ్డాకుల మండల అధ్యక్షులు బోయ రమేష్, పంచాయతీ సెక్రెటరీ అర్జున్, జిపిఓ నరసింహులు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.



# పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మారుపాకుల చిట్టెమ్మ



**కొల్లాపూర్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి గ్రామ సర్పంచిగా మారుపాకుల చిట్టెమ్మ సోమవారం ఉదయం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భే గా ఆమె మాట్లాడుతూ పెంట్ల వెల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన విజయం తనది కాదు అని ఆ విజయం ఫెంట్ల వెల్లి గ్రామ ప్రజలందరిది అని తన గెలుపుకు ప్రత్యక్షంగా క ృషి చేసిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, మరో ప్రేమగా సహకరించిన వివిధ పార్టీల నాయకులకు స్వఛరేద సంస్థ సభ్యులకు నాయ కులకు పెంట్లవెల్లి గ్రామ సర్పంచి మా రుపాకుల చిట్టెమ్మ తన క ృతజ్ఞతలు తెలియజేశారు. తన పదవీకాలం లో ప్రజలందరికీ తన సేవలను నిష్పక్షపాతంగా అందిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రమాణ స్వీకారం అయిపోయిన తర్వాత గ్రామపంచాయతీ భవనం తన చాంబర్లో వార్డు మెంబర్లతో కలిసి మొదటి సమావేశం నిర్వహి ంచారు. అనంతరం అక్కడికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేరుకొని సర్పంచ్ చిట్టెమ్మకు శాలువతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు వారితోపాటు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు పార్టీ కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.



# నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే



**అడ్డాకుల. డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి )**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల ప్రమాణ శ్రీకారం కార్యక్రమానికి సోమ వారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై సర్పం చులను షాలువాతో సన్మాని ంచారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 8, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 7 బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఒక్కరు ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక్కరు, సర్పంచులుగా గెలుపొందారు. గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పద్మజా రెడ్డి హాజరయ్యారు.

# నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఉప్పరి వెంకటేష్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**



అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం జక్కరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం రోజున సర్పంచ్ ఉప్పరి వెంకటేష్,ఉప్పసర్పంచ్ క ృష?వేణి వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చెపట్టారు. గ్రామ పెద్దలు గ్రామస్తులు కలిసి గ్రామ నూతన పరిపాలక కమిటీ ఉప్పరి వెంకటేష్ సర్పంచ్ ఉప సర్పంచ్ ఉప్పరి క ృష?వేణి వార్డ్ సభ్యులు కే. మహానంది,కే.రాఘవేంద్ర, కే.సుజాత,వెంకటేష్ గౌడ్, కే.తిమ్మప్ప,రాజేశ్వరి, క ృష? సభ్యులకు శాలువ పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన ఉప్పరి వెంకటేష్ మాట్లాడుతూ..గ్రామస్తులు మమ్ములను నమ్మి సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు వారందరికీ పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేస్తూ మరియు ఐదేళ్ల పరిపాలనలో గ్రామ అభివ ృద్ధికి తోడ్పాటుగా ఉంటూ గ్రామ ప్రజలకు ప్రతి అవసరము తీరుస్తానని మీ అందరి కి తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

ఈనెల 20, 21 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్ న గర్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ - 19 హాకీ టోర్నమెంట్ బాలికల విభాగంలో మహ బూబ్నగర్ హాకీ జట్టు మొదటి స్థానం సాధించింది. ఈ క్రమంలో సోమ వారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన నివాసంలో క్రీడాకారులకు (బాలికల విభాగం) శాలువాలతో సన్మానించి అభినందించారు. జాతీయస్థాయిలోను సత్తా చాటాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన సుమధుర యామిని శ్రీజ భూమికలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్, మన్యం యాదవ్, అనిల్ కుమార్, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన కాశపోగు బేబీ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**

అలంపూర్ నియోజక వర్గం రాజోలి మండలం పచ్చర్ల గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ లో నూతన సర్పంచ్ గా బేబీ సునీల్.ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బేబీ మాట్లాడుతూ..గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు తమకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో సర్పంచ్గా గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ నా హ ృదయపూర్వక క ృతజ్ఞతలుతెలియజేస్తున్నాను.ఈవిజయం నా ఒక్కరిది కాదు గ్రామ ప్రజలందరిది అని నేను గర్వంగా భావిస్తున్నాను తెలిపింది.మీరు నాపై ఉంచిన విశ్వాసానికి తగ్గట్టుగా గ్రామ అభివ ృద్ధి కోసం ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం నిజాయితీతో పారదర్శకంగా పనిచేస్తానని హామీ ఇస్తున్నాను.గ్రామ పెద్దలు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు మెంబర్ల ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు గ్రామ యువకులు అందరూ కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రావుల చెరువు గ్రామంలో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ అభ్యర్థులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**

అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం రావుల చెరువు గ్రామంలో సోమవారం రోజున ఉదయం 10 : గంటలకు గ్రామ పంచాయితీలో గ్రామ సెక్రటర్ హరిక ఆధ్వర్యంలో సర్పంచ్ ఆర్.జయమ్మఉప సర్పంచ్ కే.రాణి వాడు మెంబర్స్ యుగేందర్,పద్మ,బి,ఉషారాణి,సుజాత ఎం.రాజు,ఏ.భాస్కర్ ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం గ్రామ ప్రజలు వారిని శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సోమనాద్రి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం జింకలపల్లి గ్రామములో సోమవారం రోజున సర్పంచ్ ఉప్ప సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమనాద్రి గ్రామ సర్పంచ్ మద్దిలేటి,ఉప సర్పంచ్ సోమన్న గ్రామ సెక్రెటర్ శారద ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.అనంతరం సోమనాద్రి ప్రమాణ స్వీకారం చేసిన వారిని శాలువా.పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# జాతీయ గణిత దినోత్సవం

**నర్వ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

మండల కేంద్రం లోని నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందరరేగా. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌లి గారి ఫోటోకు పూలమాల వేసి నివాళు లు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోపాధ్యాయురాలు శ్రీమతి సునీత గారు మాట్లాడుతూ,రామానుజన్ గారు గణితంలో చేసిన అదుతేమైన పరిశోధనలు, సంఖ్యా సిద్ధాంతంలో ఆయన అందించిన సేవలు మరియు ఆయనకు లభించిన ప్రపంచవ్యాప్త గుర్తింపు గురించి విద్యార్థులకు వివరించి, ఆయన జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.

గణిత ఉపాధ్యాయులు మల్లేష్ మాట్లాడుతూ,గణితం కేవలం పాఠ్యాంశమే కాకుండా ఆలోచనా శక్తిని, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని పెంపొందించే శాస్త్రమని వివరించారు. రామానుజన్ గారు ఎలాంటి సౌకర్యాలు లేకుండానే స్వయంక ృషితో ప్రపంచ స్థాయి గణితవేత్తగా ఎదిగారని అన్నారు.ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులు గణితమంటే భయపడకుండా, ఆసక్తితో అభ్యసిస్తే



ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సునీత గారు,సీనియర్ ఉపాధ్యాయులు మధుసూదన్ గారు, మన్యం గారు, గణిత ఉపాధ్యాయులు మల్లేష్,అబ్దుల్ సలీం గారు,శ్రీశైలం గారు, సురేష్, విజయ్ కుమార్ గారు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏమినోనిపల్లిలో సర్పంచ్ ఉపసర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం





**డిసెంబర్ -22 ధన్వాడ (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని ఏమినోనిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ఉన్నతాధికారుల సమక్షంలో ఘనంగా జరిగిందిఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా బోయ నాగేష్ ఉప సర్పంచ్‌గా సిద్ధప్ప ప్రమాణ స్వీకారం చేశారు అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షులు కావాలి నరహరి వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుఈ సందరరేగా సర్పంచ్ బోయ నాగేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివ ృద్ధికి పూర్తి స్థాయిలో క ృషి చేస్తామని తెలిపారు ఇప్పటికే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మోటార్ పంపును ఏర్పాటు చేసినట్లు చెప్పారు అలాగే ఇప్పటివరకు 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా మిగతా ఇల్లు లేని అర్హులందరికీ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారుఅదేవిధంగా ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో కళ్యాణ మండపం నిర్మాణం అండర్ డ్రైనేజీ



వ్యవస్థ వీధి దీపాల స్తంభాల ఏర్పాటు వంటి అభివ ృద్ధి పనులు చేపడతామని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారుగ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసి మాడల్ సర్పంచ్‌గా పేరు సాధిస్తామని బోయ నాగేష్ తెలిపార్

# దామరగిద్ద మండలంలో ప్రజాపాలనకు శ్రీకారం



## అంగరంగ వైభవంగా సర్పంచ్, ఉపసర్పంచ్ పాలకవర్గాల ప్రమాణస్వీకారం

**దామరగిద్ద డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాలలో నూతనంగా కొలువుదీరిన సర్పంచులు ఉపసర్పంచులు మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామపంచాయతీ కార్యాలయాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా ప్రజల ఆశలతో నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు సర్పంచులు, ఉపసర్పంచులతో అధికారికంగా



ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణస్వీకారాల అనంతరం నూతన ప్రజాప్రతినిధులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే తమ ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాలలో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు తాగునీరు పారిశుద్ధ్యం రహదారుల అభివృద్ధి వంటి సమస్యలపై సమిష్టిగా పోరాడుతూ పరిష్కారం చూపుతామని సర్పంచులు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడి ఇంటి ముంగిటికి చేర్చడమే తమ ప్రధాన కర్తవ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు గ్రామ పెద్దలు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భారీగా హాజరై నూతన పాలకవర్గాలకు అభినందనలు తెలియజేశారు.

# సింగోటం కల్వకోల్ ఎన్మాన్ బెట్ల గ్రామపంచాయతీ సర్పంచుల సన్మానం








**కొల్లాపూర్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

సింగోటం గ్రామపంచాయతీ సర్పంచ్ యాదన్న గౌడ్ ఎన్మన్ బెట్ల సర్పంచ్ అల్లంపూర్ సింధుజ కల్వకోల్ గ్రామపంచాయతీ సర్పం చ్ శీను గార్లు మాట్లాడుతూ మేము మా గ్రామానికి సంబంధించి ఏ నిధులైన గ్రామపంచాయతీకి వస్తే వాటిని మమ్మల్ని నమ్ముకుని ఓటు వేసిన ఆయా గ్రామ ప్రజలకు తప్పకుండా అందుబాటులో ఉంచుతామని వారికి ఎలాంటి అవసరం వచ్చిన కచ్చితంగా ఆదుకుంటామని మూడు గ్రామాల సర్పంచ్లు ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.మా మూడు గ్రామపంచాయతీల ప్రజలందరికీ పేరుపేరునా హ ృదయపూర్వక ధన్యవాదాలు. 1) అల్లంపూర్ సింధుజ(ఎన్మన్ బెట్ల సర్పంచ్) 2) యాదన్న గౌడ్(సింగోటం గ్రామ సర్పంచ్) 3) శీను(కల్వకోల్ గ్రామ సర్పంచ్) అనంతరం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు అవినాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ధర్మతేజను సన్మానించిన మంత్రి



**కొల్లాపూర్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

కొండూరు గ్రామంలో సర్పంచ్ సన్మానం కార్యక్రమం అయిపోయిన తర్వాత మంత్రి జూపల్లి క ృషారావు కార్యాలయంలో శాలువాలతో సర్పంచ్లను సన్మానించారు. పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన కేతూరి ధర్మతేజ ను మరియు గెలుపులో ప్రధాన పాత్ర వహించి అండగా నిలిచిన మాజీ సర్పంచ్ పెంట్లవెల్లి మండల సీనియర్ నాయకులు నల్లబోతుల గోపాల్ ను కొల్లాపూర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయం ముందు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి క ృషా?రావు.



# మంత్రోనిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా బీజేపీ ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారం





**డిసెంబర్-22 ధన్వాడ (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల సమక్షంలో ఘనంగా జరిగిందిఈ సందర్భంగా సర్పంచ్‌గా బీజేపీ అభ్యర్థి ఎన్ రవి కుమార్ ఉప సర్పంచ్‌గా ఎస్ ఆంజనేయులు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ పార్టీ నాయకులు ఉదయ్ భాను జిల్లా ఉపాధ్యక్షులు మల్లప్ప ప్రవీణ్ రెడ్డి రవి సతీష్ శ్రీనివాస్ రెడ్డి కృష్ణయ్య పాటు పలువురు ముఖ్య నాయకులుతదితరులు హాజరై నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్లు బీజేపీ కార్యకర్తలు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ప్రమాణ స్వీకార అనంతరం గ్రామంలో సంబర వాతావరణం నెలకొందిఈ సందర్భంగా సర్పంచ్ ఎన్ రవి కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని అన్నారు గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు ముఖ్యంగా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి రహదారుల విస్తరణ వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారుఅదేవిధంగా గ్రామంలోని అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి మంత్రోనిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారుగ్రామ ప్రజల సహకారంతో మంత్రోనిపల్లి ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ రవి కుమార్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమం బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది

## కోటకొండ నూతన పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేసిన స్పెషల్ ఆఫీసర్ రాములు





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం కోటకొండ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేపించారు. స్పెషలాఫీసర్ రాములు, అందరూ అధికారులకు సహకరిస్తూ గ్రామ అభివృద్ధికై వార్డు మెంబర్లు ప్రజాప్రతినిధులు సహకరించుకొని కోటకొండ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని వారికి సూచించారు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీలు సర్పంచులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## లింగారెడ్డిపల్లిలో సర్పంచ్ మొగులప్పకు టీడీపీ నేతల ఘన సత్కారం

**- గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి**

**- రాములు యాదవ్**



**దామరగిద్ద డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

దామరగిద్ద మండలం లింగారెడ్డిపల్లి గ్రామపంచాయతీ టీడీపీ సర్పంచ్‌గా ఎన్నికైన కావలి మొగులప్ప పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు సర్పంచ్ మొగులప్పను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ పదవిని అధికారం గా కాకుండా ఒక గొప్ప బాధ్యతగా భావించి గ్రామాభివృద్ధికి బలమైన పునాదులు వేయాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ సర్పంచ్‌కు సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని అలా చేస్తే పార్టీకి కూడా మంచి గుర్తింపు వస్తుందని రాములు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈరన్న గౌడ్ మండల ఉపాధ్యక్షుడు నారాయణ గౌడ్ వెంకటప్ప నర్సప్ప నారాయణపేట పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్ వద్దినారాయణతో పాటు పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేపిచ్చిన మండల అధికారి ఎంపీవో బాలాజీ



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం తిరుమలపూర్ గ్రామంలో నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు మండల అధికా ఎంఈఓ బాలాజీ, ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సూచించారు.

## పెద్దమారూర్ గ్రామ నూతన సర్పంచ్ జయమ్మ ప్రమాణస్వీకారం






**చిన్నంబావి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మూగి నరేష్‌తో పాటు వార్డు సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతరావు, చుక్కారావు, తిరుపాల్ రావు, మాజీ ఎంపీటీసీ కే. చంద్రయ్య, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషన్నయ్య, పి. రాజ్‌కుమార్, శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడు, మూలే రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు గడ్డం నరహరి, గడ్డం మద్దిలేటి, కే. గోపాల్, కే. రామకృష్ణ, పి. శివకృష్ణయ్య, కే. కృష్ణయ్య, నాగరాజు, జగ్గారి జనార్ధన్ రెడ్డి, కే. లక్ష్మయ్య, కే. నవీన్, బి. శ్రీనివాసులు, బి. ఈశ్వరయ్య, కొములయ్య మూగి పెద్ద కురుమయ్య, ఆ వొత్తు పరశురాముడు, బత్తుల వెంకటరాముడు, అమరేందర్, రెడ్డి కే వెంకటేశ్వర్లు, కె ఎల్లయ్య, కే శవ, ఆర్ సురేష్ నాయుడు, కిషోర్ నాయుడు, మోహన్ యాదవ్,భీముడు, పెద్ద ఉషనయ్య, తదితరులు పాల్గొన్నారు.పంచాయతీ సిబ్బంది,కార్యదర్శి బి. శ్రీనివాసులు,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లోకుర్తి నూతన సర్పంచ్ జోగి రాజుకు ఘన సన్మానం

**దామరగిద్ద డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

దామరగిద్ద మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జోగి రాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆశన్‌పల్లి గ్రామానికి చెందిన తోటి మిత్రులు సర్పంచ్ జోగి రాజును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సర్పంచ్ జోగి రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి భగవంతుగౌడ్ గురుమూర్తి విజయ్ బాబు గోపాల్ లోకుర్తి నారాయణ రెడ్డి సాయి పాల్గొన్నారు.



# విద్యార్థి సంఘాల నాయకుల మీద జర్నలిస్టుల మీద కేసులు ఎత్తివేయాలి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థుల బస్సుల కోసం ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద, వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల మీద, ఆర్టీసీ వారు పెట్టిన అక్రమ కేసుల ను ఎత్తివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(%ూణుూఖ%) ధన్వాడ మండల కమిటీ ఆధ్వర్యంలో హెచ్చరించారు. ఈ సందర్భంగా %ూణుూఖ% మండల ప్రధాన కార్యదర్శి బి.పరశురాం మాట్లాడుతూ విద్యార్థుల బస్సుల కోసం నిరీక్షిస్తున్న విద్యార్థుల తరపున వారికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల సంఘం నాయకులు %ూణుూఖ, ూఖీ×,ూదీవూ% విద్యార్థి సంఘాల నాయకులు వారికి బస్సు సౌకర్యం కల్పించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్నారని కనీసం విద్యార్థుల దగ్గరికి వచ్చి డిపో అధికారులు కనీసం వారి బాధ్యత కలిగించాల్సిన సమాధానాలను కూడా ఇవ్వకపోవడం అలాగే విద్యార్థులని తక్కువ చేసి మాట్లాడడం సరైనది కాదని అన్నారు. అట్లాగే అక్రమ కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని ఆర్టీసీ అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.ఇప్పటికీ ఆర్టీసీ డిపో అధికారులమీద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఉందని అనేక ఆరోపణలు ఉన్నాయి , ఇవి మార్చుకోపోగ మళ్లీ వారి మీద కేసులు పెట్టడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని




అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బస్సు డిపో మేనేజర్ లావణ్య గారును వెంటనే సస్పెండ్ చేయాలని వారు అన్నారు. ఒకవేళ లేని పక్షంలో %ూణుూఖ% మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థితో కలిసి రోడ్డెక్కి ధర్నాలు చేపడతామని వారి హెచ్చరించారు.

ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు మాజీ జిల్లా నాయకుడు వై కురుమూర్తి, మండల నాయకులు అరవింద్, శివ కుమార్, రమేష్, నరసింహ, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల దురాచారాన్ని నిర్మూలిద్దాం



ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు



**నర్వ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**
బాల్యవివాహాల దురాచారాలను నిర్మూలిద్దామని నారాయణపేట జిల్లా నర్వ మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు, సోమవారం నర్వ మండల కేంద్రంతో పాటు నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో కొత్తగా ఎన్నికైన ఆయా గ్రామాల ఆయాసర్పంచులు ఉప సర్పంచ్ పాలకమండలి సభ్యులు ప్రధానంగా గుర్తించుకోవలసిన విషయమేమిటంటే ప్రభుత్వం బాల్యవివాహాల దురాచారాల నిర్మూలించాలనే అంశంపై ప్రత్యేక చట్టాలతో తీసుకుంటూ ఆదేశాలు జారీ చేసింది అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సర్పంచులు పాలకమండలి కలిసికట్టుగా ఉండే గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలపై దిష్టి సారించి మీ పాలనను ప్రజలతో మెప్పు పొందాలని తెలిపారు,

**నర్వలో ప్రమాణ స్వీకారోత్సవం చేసిన పాలకమండలి**
అంతకంటే ముందు సర్పంచ్ తీలేటి హనుమంత రెడ్డి, ఉపసర్పంచ్ దండు అజయ్,, వార్డు సభ్యులను ఒక్కొక్కరిగా, ప్రమాణ స్వీకారం చేయించారు, అంతకంటే ముందు గ్రామ పంచాయతీ సెక్రెటరీ బుచ్చిరెడ్డి అరగంట పాటు మాట్లాడుతూ, గ్రామ పాలకమండలి ఏ విధంగా విందాలనే విధి విధానాలను గ్రామంలోని వార్డు సమస్యలను ఎలా తీర్చాలి నిధులను ఎలా సమకూర్చుకోవాలి అందరితో ఎలా మెలకువలను వారికి తెలిపారు, నూతనంగా ఏ నీకైనా సర్పంచ్ హనుమంత రెడ్డి, గ్రామపంచాయతీలో సరిపడా ఫర్నిచర్సును యునైటెడ్ చేయాలని కోరగా గ్రామస్తులతో సమకూర్చు ఉన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత గ్రామ మంగా తీర్చిదిద్దుతా ఉత్తమ గ్రామపంచాయతీగ మండలం లో పేరు వచ్చేలా కృషి చేస్తానన్నారు, పాలకమండలిసభ్యులు అందరూ కూడా పార్టీలకతీతంగా ఉండి గ్రామాభివృద్ధి కోసం నాతో సహకరించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హనుమంతు, వెంకటయ్య, సంగమ ఎల్లప్ప, భాగ్యలక్ష్మి ఆరే భాగ్యమ్మ సోనీ, వెంకటన్న పి లక్ష్మి. అరుణ, జానకమ్మ, వెంకటన్న, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం నిర్వాసిత గ్రామాల నూతన సర్పంచులకు ఘన సన్మానం

**-జీఓ98 పరిష్కారానికి కృషి చేస్తామన్న నూతన సర్పంచులు**

**చిన్నంబావి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**
చిన్నంబావి మండల పరిధిలోని శ్రీశైలం నీటిముంపు నిర్వాసిత గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులను ప్రమాణస్వీకారం అనంతరం నిర్వాసితులు ఘనంగా సన్మానించారు. పెద్ద మారూర్, యాపర్ల, బెక్కెం, గూడెం, కొప్పునూరు, చెల్లెపాడు గ్రామాల సర్పంచులకు సోమవారం ఉదయం 10.30 గంటలకు గ్రామంలో శాలువాలు, పూలమాలలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మిగిలిన కొన్ని గ్రామాల సర్పంచులకు రెండు మూడు రోజుల్లో సన్మానం చేయనున్నట్లు నిర్వాసితుల కమిటీ సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీశైలం నిర్వాసితుల కమిటీ సభ్యులు పెబ్బేటి నారాయణరెడ్డి, డాగోజీ రావు, గోవిందు, దామోదర్ తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ, శ్రీశైలం నిర్వాసితులకు సంబంధించిన జీఓ 98 సమస్య తమకు పూర్తిగా తెలిసిన విషయమని అన్నారు. దాదాపు 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యపై మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి, నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించేలా కచ్చితంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. వయోభారంతో చాలామంది నిర్వాసితులు అవకాశం కోల్పోతున్నారని, కొంతమంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వచ్చేలా నిరంతరం కృషి



చేస్తామని తెలిపారు. చివరగా గ్రామస్తులు, నిర్వాసితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు పెబ్బేరు రంగస్వామి కొత్తకోట కృష్ణ డాక్టర్ రఫీ యాపర్ల నరసింహ దామోదర్ బెక్కెం కాంతయ్య రమేష్ సింగ్ విష్ణు సాగర్ రాఘవేంద్ర శెట్టి రాజు బాలస్వామి సుధాకర్ నటరాజ్ బి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



# బాపనపల్లిలో ఘనంగా సర్పంచ్ ఉపసర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం



దామరగిద్ద డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):
దామరగిద్ద మండల పరిధిలోని బాపనపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్‌గా గవినోళ్ల శ్రీనివాస్‌తో స్పెషల్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం నిర్వహించగా అనంతరం ఉపసర్పంచ్‌గా ఊరబాయి అంజప్పతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వార్డు సభ్యులతో కూడా వార్డు నెంబర్ల వారీగా ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ప్రమాణ స్వీకారానంతరం సర్పంచ్ ఉపసర్పంచ్‌లు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరువురికి గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను సమిష్టిగా ఎదుర్కొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజల సహకారంతో బాపనపల్లిని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ బోయిని గజలప్ప గవినోళ్ల హనుమంతు ఆచరప్ప బుక్‌కీపర్ నర్సింహులు మాగి పీఏసీఎస్ నంబర్ నర్సింహులు ఉపసర్పంచ్ దేవేందర్ మాజీ వీఆర్వో పరమాత్మతో పాటు ఆర్మీ సైనికులు మహేష్‌కుమార్ గవినోళ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గునుముక్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారం



**డిసెంబర్-22 ధన్వాడ (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని గునుముక్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చంద్రనోళ్ల అనంతమ్మ అయ్యప్ప రెడ్డి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమం గ్రామంలో ఘనంగా నిర్వహించబడిందిఈ కార్యక్రమానికి ఉన్నత అధికారులు గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్లు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఉప సర్పంచ్‌గా మడిమింటి నర్సిములు వార్డ్ మెంబర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారుఈ సందర్భంగా సర్పంచ్ అనంతమ్మ అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు గ్రామంలో సీసీ రోడ్లు వీధి దీపాలు తాగునీటి సౌకర్యం మెరుగుపరచడంతో పాటు ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్‌తో పాటు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అయ్యవారిపల్లి గ్రామ నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం

**చిన్నంబావి డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మేకల పద్మావతి శేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం సన్మాన కార్యక్రమానికి హాజరైన వనపర్తి జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ, బీజేపీ నాయకులు మేకల చెన్నయ్య యాదవ్ నూతన సర్పంచ్ మేకల పద్మావతి శేఖర్‌ను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పనలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మేకల చెన్నయ్య యాదవ్ తో పాటు మద్దిలేటి తదితరులు ఉన్నారు.



# యూరియా కొనుగోలుకు 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్' తప్పనిసరి

## - యాప్ ద్వారానే బుకింగ్, అమ్మకాలు జరగాలి : జిల్లా వ్యవసాయ శాఖ స్పష్టం

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు రైతులు యూరియా కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ముందుగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది. అలాగే యూరియా విక్రయించే ప్రతి డీలర్ కూడా ఈ యాప్ ద్వారానే అమ్మకాలను నిర్వహించాలని ఆదేశించినట్లు వెల్లడించింది.ఈ నేపథ్యంలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉందని, రైతులు మరియు డీలర్లు అందరూ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. యాప్ ద్వారా యూరియా పంపిణీ పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**రైతులకు ముఖ్య సూచనలు:**

రైతులు లేదా పౌరులు తమ మొబైల్ నంబర్ ద్వారా యూరియా బుకింగ్ యాప్‌లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు.జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్‌ను ఎవరైనా పరిశీలించవచ్చు.పట్టా భూ యజమానులు, అర్ ఓ ఎఫ్ ఆత్ పట్టాదారులు, నాన్-పట్టా /ఎన్ డీ ఎస్ రైతులు, కౌలుదారులు మాత్రమే యూరియా బుకింగ్‌కు అర్హులు.గుర్తింపు నిర్ధారణ కోసం పీ పీ బీ (పట్టా పాస్‌బుక్)తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటిపి పంపబడుతుంది.

రిటైలర్లు నివేదించిన రియల్ టైమ్ స్టాక్ ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు.బుకింగ్ పూర్తయిన తరువాత ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది.నమోదు చేసిన సాగు విస్తీర్ణం




ఆధారంగా యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది.పంపిణీ సక్రమంగా జరిగేందుకు బుకింగ్‌లు నిర్దిష్ట విరామాల్లో బహుళ విడతలుగా విభజించబడతాయి.జిల్లాలోని ఏ అధీకృత రిటైలర్ లేదా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నుంచి అయినా యూరియాను పొందవచ్చు.కేటాయించిన మొత్తం యూరియాను ఒకటి లేదా ఎక్కువ రిటైలర్ల నుంచి తీసుకునే సౌలభ్యం ఉంది.సాగు ట్యాబ్‌లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తరువాత దానిని మార్చేందుకు వీలుండదు.

యూరియా బుకింగ్ 24 గంటలు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఆలోపు వినియోగించకపోతే, బుకింగ్ ఆటోమేటిక్‌గా రద్దై స్టాక్ మళ్లీ సిస్టమ్‌లోకి వెళుతుంది.యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా, ప్రతి రైతుకు న్యాయంగా ఎరువులు అందేలా ఈ యాప్‌ను వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారి రైతులకు విజ్ఞప్తి చేశారు.

# కేరళ చూపింది మార్గం తెలంగాణ నడవాల్సిందే!





## - గ్రామాలకు 50% బడ్జెట్ కేటాయించాలి: బి.వెంకట్

**దామరగిద్ద డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

గ్రామాలను పక్కనపెట్టి పాలన సాగితే అభివృద్ధి కేవలం నినాదంగానే మిగిలిపోతుందని సీపీఎం జాతీయ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 50 శాతం నిధులను గ్రామ పంచాయితీలకు కేటాయించినప్పుడే నిజమైన గ్రామ స్వయంపాలన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సోమవారం దామరగిద్ద మండల పరిధిలోని ఉడ్మలగిద్ద గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల అభినందన బహిరంగ సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. సీపీఎం సారథ్యంలో నడుస్తున్న కేరళ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు బడ్జెట్‌లో 50 శాతం నిధులు కేటాయించి దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని గుర్తు చేశారు. అదే మోడల్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలను నిర్వీర్యం చేసి అధికారాన్ని కేంద్రీకరించే విధానాలతో ప్రజాస్వామ్యం బలహీనపడుతుందని హెచ్చరించారు. గ్రామ పంచాయితీలకు నిధులు, అధికారాలు, నిర్ణయాధికారాలు ఇవ్వకపోతే గ్రామాభివృద్ధి మాటలు వృథా అవుతాయని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో గాంధీ పేరును తొలగించి కొత్త పేర్లు పెట్టడం సిగ్గుచేటని అన్నారు. ఉపాధి పథకానికి నిధులు తగ్గించడం ద్వారా గ్రామీణ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎం పార్టీ బలపర్చిన ఉడ్మలగిద్ద గ్రామ సర్పంచ్ సత్యమ్మ ముస్తాపేట గ్రామ సర్పంచ్ సరస్వతి, దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ కామ్రేడ్ లాలప్ప, అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ అనంతమ్మలను బి.వెంకట్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. దామరగిద్ద మండలంలో సీపీఎంకు ప్రజలు చూపుతున్న ఆదరణ గ్రామీణ ప్రజల చైతన్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము సీపీఎం జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామిరెడ్డి సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నారాయణపేట డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ సీపీఎం జిల్లా నాయకులు గోపాల్ అంజిలయ్య గౌడ్ తదితరులు పాల్గొని గ్రామ స్వయంపాలన బలోపేతంపై ఘాటుగా ప్రసంగించారు.

## భారత రాజ్యాంగంపై నిజమైన విశ్వాసంతో పాలన చేస్తా

### - కుసుమూర్తి నూతన సర్పంచ్ మోనేష్

**కృష్ణ, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

కృష్ణ మండల పరిధిలోని కుసుమూర్తి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మోనేష్ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా మోనేష్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ప్రమాణ స్వీకారానంతరం సర్పంచ్ మోనేష్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగంపై పూర్తి విశ్వాసంతో పారదర్శకమైన పాలన అందిస్తానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని, ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో కుసుమూర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీపురం గ్రామ సర్పంచ్‌గా చంద్రశేఖర్



**నర్వ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

శ్రీపురం గ్రామ సర్పంచ్ గా చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం నారాయణపేట జిల్లా శ్రీపురం గ్రామపంచాయతీలో అధికారికంగా జరిగింది ప్రమాణ స్వీకారోత్సవం, జరిగింది ధర్మసమాజ్ పార్టీ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన పాలకవర్గ సర్పంచ్ చంద్రశేఖర్ ప్రమాణ స్వీకరణ అనంతరం గౌరవించిన ధర్మ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈశ్వర్ గారు., లు అభినందనలు తెలిపారు

## గ్రామలలో నూతన సర్పంచ్ లు ప్రమాణ స్వీకారోత్సవం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**

అలంపూర్ నియోజకవర్గంలోగ్రామ పంచాయితీ ఎన్నికలలో సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు మెంబెర్స్ గా గెలుపొందిన సభ్యులు తెలంగాణా ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం ఇటిక్యాల మండలంలోని ఆయా గ్రామాలలో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు గోపల్ దీన్నెలో సర్పంచ్ గా వేంకటేశ్వరమ్మ,ఉప్ప సర్పంచ్ మరియమ్మ,పెద్దదిన్నె సర్పంచ్ గొల్ల సుజాత, ఉపసర్పంచ్ నవత, శివనాంపల్లి సర్పంచ్ చిట్టెమ్మ,ఉపసర్పంచ్ వెంకటన్న,మునగాల సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఉపసర్పంచ్ పుణ్యమ్మ, నక్కల పల్లి సర్పంచ్ రాజకుమార్,ఉపసర్పంచ్ రంగస్వామి,ఇటిక్యాల సర్పంచ్ జీవన్ రెడ్డి. ఉపసర్పంచ్ నాగరాజు, ఉదండాపురం సర్పంచ్ గొల్ల మహేష్.షాబాధ సర్పంచ్ డేవిడ్. ఉపసర్పంచ్ పరుశరాముడు,బుడ్డరెడ్డి పల్లి సర్పంచ్ గొల్ల సావిత్రి. ఉపసర్పంచ్ సువర్ణ, శాతర్ల సర్పంచ్ అంచేమ్మ, ఉపసర్పంచ్ దర్శన్ మహమ్మద్,వావిలాల సర్పంచ్ మోహన్ గౌడ్ ఉపసర్పంచ్ మౌలాలి, మొగలి రావుల చెరువు సర్పంచ్ జయమ్మ ఉపసర్పంచ్ రాణి, శనగపల్లి సర్పంచ్ చిట్టెమ్మ,ఉప సర్పంచ్ పావని లతో వార్డు మెంబెర్స్ తో ప్రమాణస్వీకారం చేశారు అనంతరం వారు సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టారు బాధ్యతలు చేపట్టిన వారిని గ్రామాలలో ప్రజలు సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు.ఉదండాపూర్ ఉపసర్పంచ్ ప్రమాణస్వీకారంకి దూరంగా ఉన్నారు. ఈకార్యక్రమంలో గ్రామాలలో ఆయా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

### : జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

పార్లమెంట్ సభ్యుడు, ప్రముఖ సామాజిక కార్యకర్త జి. వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జి. వెంకటస్వామి పార్లమెంట్ సభ్యుడిగా ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా ధైర్యంగా ప్రస్తావిస్తూ, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు. ఒక సామాజిక కార్యకర్తగా పేదలు, బలహీన వర్గాలు, కార్మికులు, నిరుద్యోగ యువత అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం వెంకటస్వామి చేసిన కృషి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని, ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన నిబద్ధత భావి తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న నాయకుడిగా వెంకటస్వామి నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ రుక్మిణి భాయి, ఆర్ఐ (అడ్మిన్)తో పాటు జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కొప్పునూర్ నూతన సర్పంచ్‌గా వడ్డేమాన్ బిచ్చన్న ప్రమాణ స్వీకారం

## -గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా : సర్పంచ్ బిచ్చన్న

**చిన్నంబావి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 17న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా బిచ్చన్న విజయం సాధించగా, నేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న మాట్లాడుతూ%ొ%ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు.చిన్నంబావి,కొప్పునూర్ మీదుగా లక్ష్మీపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారితో చర్చించి, త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకొని, కొప్పునూర్‌ను ఆదర్శ గ్రామంగా



తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీచ్పల్లి యాదవ్, తగరం శ్రీనివాసులు, రేణుక, లక్ష్మీ నరసింహ, విష్ణువర్ధన్ రెడ్డి, పెద్ద చిన్నారెడ్డి, చక్రధర్ రెడ్డి, కాంత రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళలకు భద్రత కల్పించడమే షీ టీమ్ లక్ష్యం

## -షీ టీమ్ ఏ.ఎస్.ఐ విజయలక్ష్మి

**నాగర్ కర్నూల్ : 22 డిసెంబర్ప్రజా జ్యోతి**

మహిళలకు,బాలికలకు భద్రత కల్పించడమే షీ-టీమ్ లక్ష్యమని ఏ ఎస్.ఐ విజయలక్ష్మిఅన్నారు సోమవారం బిజినపల్లి మండలలోని పాలెం అగ్రికల్చర్ కళాశాలలో షీ-టీం అవగాహనసదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఎస్.ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై,బాలికలపై జరిగే ఈవ్-టీజింగ్,స్టాకింగ్,ర్యాగింగ్, అసభ్య ప్రవర్తన,ఆన్‌లైన్ వేధింపులు మరియుబెదిరింపులపై షీ-టీమ్స్ వెంటనే స్పందిస్తుందని,మహిళలు భయంలేకుండా,స్వేచ్ఛగా సురక్షితవాతావరణంలో జీవించేందుకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే షీ టీమ్స్ లక్ష్య మనిఅన్నారు.మహిళలపై ధాదులు జరిగితే సహాయం కోసం డయల్ 100లేదా 8712657676 కు కాల్ చేయవచ్చని,ఫిర్యాదు గోప్యంగా ఉంచి తక్షణ చర్యలు తీసుకుంటామని,భరోసా సెంటర్‌లో మహిళలు,పిల్లల నేర బాధితులకు ఒకే చోట అన్ని సేవలు ఉంటాయని,లైంగిక వేధింపులు, %ూజూూ% కేసుల్లో భయంలేని వాతావరణంలో సహాయం అందుతుందని,బాధితుల గోప్యత, గౌరవం,భద్రతకు అధిక ప్రాధాన్యత ఉంటుందనిఅన్నారు.గృహ హింస,హారస్మెంట్ బాధితులకు షెల్టర్,కౌన్సెలింగ్ తో పాటు న్యాయ సహకారం అందుతుందన సహాయం కోసం 181 టోల్ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ పుష్పవతి,అసిస్టెంట్ ప్రొఫెసర్,సత్యనారాయణ,కళాశాల ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# గూడెం సర్పంచ్‌గా కొత్త వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా కొత్త వెంకట్ రెడ్డి సోమవారం అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఉప సర్పంచ్‌గా సింగోటం శోభ ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల పొత్తుతో గెలుపొందిన ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పత్రిక విలేకరుల తో మాట్లాడిన గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి.. గ్రామంలో డ్రైనేజీ, తాగునీరు, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలతో, గ్రామ పెద్దలతో సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అవసరమైతే ప్రభుత్వంతో పోరాడి గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులను తీసుకొస్తానని తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా గ్రామ పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు.

ఉప సర్పంచ్ సింగోటం శోభ మాట్లాడుతూ.. తనను ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ పెద్దలకు, ప్రజలకు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం పెద్దలతో కలిసి తనవంతు బాధ్యతగా పనిచేస్తానని



స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ విక్రమ్ యాదవ్‌తో పాటు గొందిపర్ల బాలకృష్ణ, ఎం.శివ, మార్కం బుడ్డమ్మ, కుమ్మరి శ్రీదేవి, ఈశ్వరమ్మ, బత్తుల మోహన్, కురువ వెంకటస్వామి, మావిళ్లపల్లి గట్టయ్య, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ మాల రమేష్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22:**

అలంపూర్ నియోజకవర్గం మనోవపాడు మండలం పల్లేపాడు గ్రామములో సోమవారం రోజున నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మాల రమేష్ అనంతరం గ్రామ బాధ్యతలు చేపట్టారు. మరియూ ఉప్ప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువా పులమతో గ్రామ పెద్దలు సన్మానించారు.సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ..నాగెలుపుకు సహకరించిన గ్రామ పెద్దలకు



శ్రేయోభిలాషులకు మిత్రులకు పాదాభివందనాలు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.మీరు నామీద నమ్మకం ఉంచి నాను గెలిపించారు మరియూ నేను కూడా గ్రామానికి అభివృద్ధి కొరకు తోడ్పాటు ఉంటానని గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ మీ ప్రతి ఒక్కరి అవసరమును తీరుస్తానని మీ అందరికి తెలుపుతున్న.



## బీఆర్ఎస్ సర్పంచుల ప్రమాణ స్వీకారానికి మాజీ ఎమ్మెల్యే



**చిన్నంబావి డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని పలు గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలకు కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు కూడా పాల్గొన్నారు.ఈరోజు చెల్లెపాడు, అయ్యవారిపల్లి, కాలూరు, చిన్నమారు, వెలుగొండ.గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి%ొ%బీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన మిషన్ భగీరథ, రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత జీవన బీమా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేసీఆర్ కిట్, నూతన జిల్లాల ఏర్పాటు, మెడికల్ కాలేజీల స్థాపన వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తించి మరోసారి బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారని అన్నారు. త్వరలోనే కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ ప్రజల ముందుకు రానుందని విశ్వాసం వ్యక్తం చేశారు.చెల్లెపాడు:గ్రామ సర్పంచ్‌గా పెద్ద నరసింహ, ఉప సర్పంచ్‌గా జే. వెంకటకృష్ణమానాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా న్యూస్‌లైన్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు.అయ్యవారిపల్లి:గ్రామ సర్పంచ్ మేకల పద్మ, ఉప సర్పంచ్ లింగరాజు ప్రమాణ స్వీకారం అనంతరం మాట్లాడుతూ%ొ% అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.చిన్నమారూర్:గ్రామ సర్పంచ్ మద్దూర్ శంకర్, ఉప సర్పంచ్ పింజారి భాష ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ మద్దూర్ శంకర్ మాట్లాడుతూ%ొ% 28 ఓట్ల మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.వెలుగొండ:గ్రామ సర్పంచ్ శరత్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ రజిత వినోద్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామంలో తాగునీరు, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలన్నింటినీ గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరిస్తామని.తెలిపారు.కాలూరు:గ్రామ సర్పంచ్ పెబ్బేటి నీలమ్మ, ఉప సర్పంచ్ లక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ ప్రజలు నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు, మాజీ సర్పంచ్ రామస్వామి, మేకల శేఖర్ యాదవ్, గూడెం ఆర్ఎంపీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారానికి హాజరైన ముఖ్య అతిథులకు సర్పంచ్ శరణ్ నాయక్ కృతజ్ఞతలు

**దామరగిద్ద డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):**

దామరగిద్ద మండలం దామరగిద్ద తండాలో సోమవారం నిర్వహించిన నూతన సర్పంచ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి భర్త విశ్వజిత్ రెడ్డిగారికి నూతన సర్పంచ్ శరణ్ నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తమపై ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే తనపై నమ్మకం ఉంచి దామరగిద్ద తండా సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంలో కీలక పాత్ర పోషించిన కుంభం శివకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే పర్ణికా రెడ్డికి శరణ్ నాయక్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి సహాయ సహకారాలు మరువలేనివని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా తీసుకుని నిజాయితీతో నిబద్ధతతో పనిచేస్తానని నూతన సర్పంచ్ శరణ్ నాయక్ స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో తండా వాసులు ప్రజాప్రతినిధులు అధికారులు యువకులు తదితరులు ఉన్నారు.

